అధికారుల నిర్లక్ష్యం..
వన్యప్రాణుల మరణమృదంగం
– తాగునీటికి అలమటిస్తున్న జింకలు

విశాలాంధ్ర – కొండాపురం : తాగేందుకు నీరు దొరకక జింకలు మృత్యువాత పడుతుండడం మంగళవారం మండలంలో కలకలం లేపింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గానుగపెంట గ్రామపంచాయతీ పరిధిలో 1350 ఎకరాల అటవీ ప్రాంతం ఉంది. కందుకూరు డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ అటవీ ప్రాంతం జింకలు, అడవి పందులు, నక్కలు కుందేలు వంటి వన్య ప్రాణులకు ఆవాసంగా ఉంది. మార్చి నెల నుంచి ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభం కావడం, గత వారం రోజులుగా 44 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు దాహం తీర్చుకోవడానికి నీరు దొరకక ఇబ్బందులు పడుతున్నాయి. అటవీ ప్రాంతంలో త్రాగునీటి గుంటలను ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పలువురు స్థానిక యువత ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాహానికి అలమటిస్తూ ప్రతిరోజు కొన్ని జింకలు మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అటవీ ప్రాంతంలో తాగునీటి గుంటలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 01, మే - 2024 4 పేజీలు

పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం విచారకరం
టిడిపి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర–ముత్తుకూరు: కృష్ణపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలోని భూములలో ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం విచారకరమని టిడిపి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారంఈపూరు, దొరువుల పాలెం పంచాయతీలలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి కోసం సేకరించిన 6, 000ఎకరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పరిశ్రమ కూడా ఈ ఐదేళ్లలో తీసుకురాకపోవడం ఏంటని పరిశీలించారు. అలాగే రిలయన్స్ 200500 ఎకరాలను రైతుల నుండి సేకరించి ఆ భూములలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఆ భూములు అలాగే ఉంచేసిందన్నారు. వాటిని కూడా రైతులకు ఇచ్చేస్తే రైతులకు ఆ యాజమాన్యం చెల్లించిన 7 లక్షల 70000 రైతుల నుండి తిరిగి ఇప్పించేందుకు తానుకృషి చేస్తామన్నారు. అలాగే కిసాన్ సెర్ఫ్ లో కూడా నేటికీ 20 ఎకరాలు అలాగే ఉన్నాయి వాటిలలో కూడా ఎలాంటి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. అలాగే కృష్ణపట్నం కంటైనర్ తిరునల్ చెన్నైకు తరలిపోవడంలో మంత్రి పాత్ర ఎక్కువగా ఉందని, తాము అధికారులకు వచ్చిన వెంటనే కంటైనర్ తెరినల్ తోపాటు కృష్ణపట్నం పోర్టు బొగ్గు వల్ల, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నుండి వెలువడి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే ఎన్డీఏ కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించిందని అందులో పూర్తిగా వికలాంగులైన వారికి నెలకు రూ.15,000 , వికలాంగులకు పదివేల రూపా యలు, వృద్ధులకు, వితంతువులకు రూ.4,000 పింఛన్ ను

2

ఎన్నికల బరిలో 129 మంది..నెల్లూరు పార్లమెంటుకు 14 మంది
అసెంబ్లీ నియోజకవర్గాలకు 115 మంది అభ్యర్థులు
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: సాధారణ ఎన్నికల ప్రక్రియలో ప్రధానఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ పూర్తయి జిల్లాలో ఎన్నికల బరిలో 129మంది నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ఎం.హరి నారాయణన్ వెల్లడిరచారు.బుధవారంకలెక్టరేట్‌లోని మీడియా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పూర్తయి ఎన్నికల బరిలో వున్న అభ్యర్థుల జాబితాను ప్రచురించినట్లు చెప్పారు. నెల్లూరుపార్లమెంటుకు 14 మంది, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 22 మంది, కావలిలో 13, ఆత్మకూరు 13, కోవూరు 13, నెల్లూరు సిటీ 15, నెల్లూరు రూరల్ 13, సర్వేపల్లి 13, ఉదయగిరి అసెంబ్లీనియోజకవర్గాల్లో 15 మంది మొత్తం 115మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు కలెక్టర్ వెల్లడిరచారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మేనెల 13న పోలింగ్ తేదీ అని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోగా పోలింగ్ జరుగు తునీ, సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్లలో ఉన్న ప్రతిఒక్కరికి ఓటువేసే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకునేందుకు ప్రభుత్వం మే 13న లేబర్ హాలిడేగా ప్రకటించినట్లు చెప్పారు. ప్రజాప్రాతినిథ్య చట్టం 126సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే మే 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారాలకు అనుమతి వుంటుందని అభ్యర్థులకు సూచించారు.పోలింగ్‌కు 48 గంటల ముందు అన్ని

2

ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా–ప్రశాంత్ రెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మీఓట్లతో గెలిచి మీపై పెత్తనం చేయడానికి నేను రాజకీయాల్లోకి రాలేదు.అయిదేళ్ల కోసారి ఓట్లకోసం వచ్చే నాయకు రాలిని అంతకన్నా కాదు. ప్రజా సేవ చేయడానికి వచ్చిన సేవకురాలినని కోవూరు తెలుగు దేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాం తి రెడ్డి అన్నారు. మంగళ వారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా కొడవలూరు, మండలం అల్లూరు పాడు, రెడ్డిపాలెం మానేగుంట గ్రామాలలో ప్రచారంలో ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రెడ్డి పాళెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీ గాఅప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రాగానే జూన్ నెలలో రూ.7వేలు పెన్షన్ డబ్బులు ఇళ్ల వద్దకే వచ్చి యిస్తామన్నారు. ఇకపై వికలాంగులకు 6 వేలు యిస్తా మన్నారు.పేదల జీవితాల్లో వెలుగు నింపేం దుకు మన చంద్రబాబు నాయుడు "బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ" అనే సంక్షేమ పథకాల ప్యాకెజీ రూపొందించారన్నారు. అక్క చెల్లెమ్మలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యంతో పాటు ఏడాదికి మూడు సిలెండరుర్లు ఉచితంగా అందచేస్తారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొన సాగించే సమర్ధత చంద్రబాబుకే ఉందన్నారు. అందుకే మీరందరు సైకిల్ గుర్తు పై కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రశాంతిరెడ్డి ప్రచార కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, మహిళలు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాగళం ఉమ్మడి మ్యానిఫెస్టో అద్భుతం

- రాష్ట్ర ప్రజల తలరాతలను మార్చనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం
- ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆరాచకాలు, దోపిడీలకు అడ్డుకట్ట వేద్దాం
- ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్టారెడ్డి

విశాలాంధ్ర – బిట్రగుంట : ప్రజాగళం ఉమ్మడి మ్యానిఫెస్టో అద్భుతమని రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఇళ్లలో సంతోషాలు వెల్లివిరుస్తాయని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) తెలిపారు. మంగళవారం ఆయన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి బోగోలు మండలంలోని ఏనుగులబావి, ముంగమూరు, తాళ్లూరు పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి టీడీపీ హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇల్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజల తలరాతలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మార్చనున్నారని, బంగారు భవిష్యత్ ను ఇవ్వనున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి 2014, 2019 లో గెలిచినా ఒక్క పని చేసింది లేదన్నారు. దోచుకోవడం, దాచుకోవడం పైనే ఎమ్మెల్యే కు శ్రద్ధ తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్ తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్లలో ఎమ్మెల్యే ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని కోరారు. మరో సారి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని గెలిపిస్తే కావలి అంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీలకు అడ్డుకట్ట వేయవలసిన

2

ప్రత్యేక హోదాపై వైసిపి, టిడిపిలకు ధ్యాసే లేదు –కొప్పుల రాజు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసిపి ,టిడిపి కూటమి నేతలు విస్తృతంగా ప్రజలకు దొంగహామీలుఇస్తూప్రజలకుభ్రమ పరుస్తున్నారని రాజు వాపోయారు. 2014, 2019 ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి, వైసిపి, టిడిపి ప్రత్యేక హోదా ఇస్తామనిపెట్టిందన్నారు. అయితే నేడు ఆ ఊసే లేకుండా ప్రజలలో మరలా ఎలా తిరుగుతారని ప్రశ్నించారు. వెంకన్న సాక్షిగా ప్రమాణం చేసిన మోడీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు ఓటు ద్వారా మోడీ కూటమికి గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాగానే ప్రత్యేక హోదా ఇస్తుందని దీంతో రాష్ట్ర అభివృద్ధి, టాక్స్ బెనిఫిట్, కొత్త కంపెనీల రావడం వలన ఈ ప్రాంతంలో వలసలు నిరుద్యోగం తగ్గుతుందని తెలిపారు. విభజన హామీలు, మహిళా సాధికారత జరుగుతుందన్నారు.ఇప్పటికే రెండు పార్టీల పాలన వల్ల పది లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం ప్రత్యేక హోదా ఫైల్ మీదే ఉంటుందని రాహుల్ గాంధీ వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. స్పెషల్ స్టేటస్ బదులు ప్యాకేజీ తెస్తానన్న చంద్రబాబు నాయుడు,నల్ల జెండాలు ఎగరేసిన టిడిపి,హెూదాముగిసిన అధ్యాయమని బిజెపితో ఏ ఒప్పందంతో మిలాఖత్ అయ్యారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో 22 ఎంపీ సీట్లు గెలుచుకున్న వైసిపి ఢిల్లీ పెద్దల మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పిన జగన్, బిజెపి చేసిన ప్రతి చట్టానికి జీ హుజూర్ అన్నాడు తప్ప రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ప్రజల్లో ఓట్లు అడిగే అర్హత . వైసీపీకి, టిడిపికి లేదని వీరిద్దరిలో ఎవరికి ఓటు వేసినా బిజెపికి ఓటు వేసినట్లేనని కొప్పుల రాజు అన్నారు. డిసిసి అధ్యక్షుడు చేవూరి దేవకుమార్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం త్వరలో నెలకొల్పబోతున్నామని పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించి రాబోయే ఎలక్షన్లలో సైనికుడి లాగా పని చేయాలని కోరారు. అలాగే ప్రతిపోరాటానికి , మిత్రపక్షమైన సిపిఐ,సీపీఎం ముందుండి ప్రజల కోసం పోరాడుతుందన్నారు. ఎంతో త్యాగంతో కూడిన పార్టీలు కాంగ్రెస్, కమ్యూనిస్టులని, ఇండియా కూటమి బలపరిచిన సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్‌ను (సిపిఎం) గెలిపించాలని కోరారు. నెల్లూరు రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఫయాజ్, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులకుఓటువేసి గెలిపించగలరని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, మోహన్, శ్రీరాములు కె.సంజయ్ కుమార్ సుధీర్, ఏఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం విచారకరం

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో పరిశ్రమల ఏర్పాటు కృషిచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి,ఉదయ భాస్కర్ , శ్యాం ప్రసాద్ రెడ్డి, రొయ్యల రంగనాథ్, శేఖర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్, భాస్కర్ రెడ్డి,సతీష్ నాయుడు, దువ్వూరు మహేష్, సురేఖ, మామిడాల సీనయ్య, కోదండ రామయ్య, పాపా రెడ్డి శ్రీధర్ రెడ్డి, పాపా రెడ్డి శ్రీనివాసు ల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం ఉమ్మడి మ్యానిఫెస్టో అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ప్రజలపై ఉందన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశపెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశాడని అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేల్లపల్లి సుధీర్, బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు రెడ్డి, ఓట్టూరు మల్లికార్జున, పొట్లూరి రమేష్, చెంచయ్య, పంది సీనయ్య, జంపాని ప్రభాకర్, ఒ.మాల్యాద్రి, ఒంటేరు ప్రసన్న, కొండయ్య, ఎల్లమ్మ, సురేష్, ఇండ్ల శ్రీనివాసులు, పులి సుబ్బారావు, చల్లా మాధవరావు, లెక్కాకుల మాధవరావు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో 129 మంది.. నెల్లూరు పార్లమెంటుకు 14 మంది

(మొదటి పేజీ తరువాయి)

హెూటళ్లు, లాడ్జీలను తనిఖీలు చేపడ్తామమని, జిల్లా బయట ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు. మద్యం విక్రయించరాదని, బార్లు, రిట్కెల్ దుకాణాలు మూసివేయనున్నట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన ఎపిక్ కార్డుతో పాటు ఆధార్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, పింఛన్ ధ్రువపత్రం, సర్వీసు ఐడెండిటి కార్డు మొదల్కెన 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈమేరకు ప్రతిఒక్కరూ ఓటరు స్లిప్పుతో పాటు గుర్తింపు కార్డు తీసుకొచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. మే 2 నుంచి ప్రతి ఇంటికి ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సర్వీసు ఓటర్లందరూ వారి నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్‌బ్యాలెటు ఓట్లు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటివరకు 19వేల ఫామ్%-%12 దరఖాస్తులు అందించామని, మరో రెండురోజుల్లో 3వేల ఫామ్%-%12లు అందించనున్నట్లు చెప్పారు. సుమారు 20వేల మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేలా ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సర్వీసు ఓటర్లకు ఏ నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉంటే ఆ నియోజకవర్గ కేంద్రంలోనే ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మే నెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంటుకు, అసెంబ్లీకు రెండు ఓట్లు వేసేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. 229 మంది అత్యవసర విభాగాల్లో పనిచేస్తున్న వారు మాత్రం వారికి కేటాయించిన రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో మే నెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 5 గంటలవరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు 1712మందికి ఫామ్%-%12డి అందించామని, వీరు మే నెల 3 నుంచి 5వ తేదీ వరకు ఒకసారి, 8 నుంచి 10వ తేదీ వరకు రెండువిడతల్లో ఇంటివద్దనే పార్లమెంటు, అసెంబ్లీకి రెండు ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. సీజ్‌చేసిన నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఆధారాలతో పరిశీలించి రూ.10లక్షల లోపు అయితే తిరిగి అందిస్తున్నామని, రూ.10లక్షలకు పైబడితే ఇన్‌కంటాక్స్ అధికారులు విచారణలో ధ్రువీకరణ అయితే అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని ప్రశాంతవాతావరణంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని, అభ్యర్థులందరూ కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు2.51 కోట్ల నగదు సీజ్ 3 బిఎస్ఎఫ్, 4 తమిళనాడు స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ బృందాలతోగట్టి బందోబస్తు-ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

జిల్లాలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన పలు తనిఖీల్లో ఇప్పటివరకు రూ.2.51 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. 26.50 లక్షల మద్యం సీజ్ చేశామన్నారు. 982మంది రౌడీషీటర్లను బ్కెండోవర్ చేసినట్లు ఎస్పీ వివరించారు. పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు 3 బిఎస్ఎఫ్, 4 తమిళనాడు స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్సు పోలీసుబృందాలనుఏర్పాటుచేసినట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా సమాచారపౌరసంబంధాలఅధికారి కె సదారావు,డిపిఆర్‌వోటిమోహన్‌రాజు, ఇంజనీర్ కిషోర్ పాల్గొన్నారు.

టిఆర్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా పనిచేయుచున్న కదిరి నాగేశ్వరరావు పదవీ విరమణ మహెూత్సవం కళాశాల సిబ్బంది, బంధుమి త్రుల ఆధ్వర్యంలో అద్భుతంగా జరిగినది ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జి ప్రిన్సిపల్ తొట్టెంపూడి సుబ్బారావు మాట్లాడు మంగళవారం పదవీ విరమణ చేసిన కదిరి నాగేశ్వరరావు 1996లో జూనియర్ అధ్యాపకునిగా అధ్యాపక ప్రస్థానం ప్రారంభించి 16 సంవత్సరాలుగా జూనియర్ కళాశాలలో సివిక్స్ అధ్యాపకునిగా పనిచేసే ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది 2012 నందు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది బుచ్చిరెడ్డిపాలెంలో పనిచేసి 2016 జులై నుండి టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బదిలీపై లో వచ్చి సుదీర్ఘ కాలం 8 సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా పనిచేసే కళాశాల అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక ముద్ర కలిగి ఉన్నారు అని తెలిపారు కళాశాలకు ముఖ ద్వారమును నిర్మించుటలో సరస్వతీదేవి విగ్రహం నిర్మించుట,లోను తన సొంత నిధులను ఖర్చు చేసి మిత్రబృందంతో వివేకానంద గాంధీ మహాత్ముని విగ్రహాలను ఏర్పాటు చేయించిన ప్రిన్సిపాల్ ని అభినందించారు ప్రిన్సిపాల్ గా ఉద్యోగ విరమణ చేయబోతున్న నాగేశ్వరరావు గురించి అధ్యాపక అధ్యాపకేతర బృందం బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు అలాగే చివరిలో ఉద్యోగ విరమణ చేయుచున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో నేను చేసిన పనులు చాలా తక్కువ అని నాకు సహకరించిన అధ్యాపక అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు కళాశాల అభివృద్ధిలో అందరి సహాయ సహకారాలు తీసుకొని ముందుకు వెళ్లానని అందువలననే విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడంలో సహాయం అందించారని గత సంవత్సరము కళాశాల 965 మార్కులతో ఈ సంవత్సరము 966 మార్కులతో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడంలో అధ్యాపక బృందము అందరం కలిసి ఇంతటి విజయం సాధించామని సభాపూర్వకంగా అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సమావేశానికి పొదిలి కళాశాల ప్రిన్సిపాల్ తారవాణి అధ్యాపక బృందం బంధుమిత్రులు పాల్గొన్నారు చివరిగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు దంపతులకు కళాశాల సిబ్బంది సన్మానం చేసే వెండి ప్లేటును బహుమతిగా అందించారు అధ్యాపక బృందం అంతా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికినారు అనంతరం తరవాణి మేడం దంపతులు బంధుమిత్రులు సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.

మెట్ట ప్రాంతం అభివృద్ధి బాబు తోనే సాధ్యం :మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి :మెట్ట ప్రాంతం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని కుర్రపల్లిలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో సేవ తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తోనే మెట్ట ప్రాంతం అభివృద్ధి సాధ్యమన్నారు టీడీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని అన్నారు తెలుగు దేశం పార్టీ గుర్తు సైకిల్ కి ఓటు వేసి గెలిపిం చాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ ఇస్తారని ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు నెలకు ఇస్తామని తల్లి వందనం పేరట ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15000 ఇస్తామని నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సునీల్ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న , రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి, మహేష్ రెడ్డి, వెంకట నరసయ్య, శివ కృష్ణ యాదవ్ మా భాష బాలకృష్ణ కొండల్ రావు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు..

సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మేకపాటి..

విశాలాంధ్ర -మర్రిపాడు :ఆత్మకూరు నియోజకవర్గంలో పలు పార్టీల నుంచి వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు శావన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని వలు మండలాల నుంచి తెలుగు దేశం, బీఎస్పీ, ఇతర పార్టీలకు చెందిన నాయకులు వైఎస్సార్సీపీలోకి చేరడంతో ఎమ్మెల్యే మేకపాటి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు, బీఎస్పీ సభ్యులు నందా ఓబులేసు తమ మద్దతు దారులతో కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు మున్సివల్ పరిధిలోని 1వ వార్డు నరసాపురంలో గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ నాయకుడు పోలంరెడ్డి హజరత్ రెడ్డి జెసీయస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు.మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో చిన్నమాచనూరు సర్పంచ్ కటకం నరసింహారావు, గుంటుపల్లి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నాగరాజు పాడు గ్రామానికి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఏఎస్ పేట మండలం గుంపర్లపాడు గ్రామ నాయకులు సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచ్ వనిపెంట రంగారెడ్డి, ఎంపీటీసీ ముడిస్వాతిల ఆధ్వర్యంలో 30 మైనారిటీ కుటుంబాలు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆనంతసాగరం మండలం వైఎస్సార్సీపీ నాయకులు బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్థంలో అనంతసాగరం టైలర్స్ యూనియన్ 60 కుటుంబాలు వారు వైఎస్సార్సీపీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా అహ్వానించారు.ఆత్మకూరు మండల జెసీయస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో కేరటం పాడుకు చెందిన టీడీపీ నాయకులు నీ ఫరిద్, వీ అల్తాఫ్, పీ జీలు, షేక్ చాంద్ బాష, పీ సాబ్జాను, పత్తిపాటి చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, జ్యోతి వెంగయ్య, మాధవరావు, పెంచలయ్యలతో పాటు 25 మంది కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఇతర పార్టీల నాయకులు జగనన్న సంక్షేమాన్ని నచ్చి ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని నమ్మకం ఉంది మా వెంట నడిపేందుకు సిద్ధమయ్యారని, వారందరికి సాదరంగా ఆహ్వానిస్తున్నామని, పార్టీలోకి వారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

జగన్మోహన్ రెడ్డి గెలుపునకు క్రైస్తవ మేధావుల సమావేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని ప్రముఖహోటల్ లో మంగళవారం నెల్లూరు క్రైస్తవ మేధావుల సమావేశం జరిగింది.ఈ సమావేశంకు డాక్టర్ రాజశేఖర్ దాసరి అధ్యక్షతవహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వైయస్ విమలారెడ్డి రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీలు పాల్గొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లోక్రిస్టియన్స్ అందరు లౌకికవాద ఆశయాలతో,ప్రజలకు సంక్షేమపథకాలు అందిస్తూ,రాష్ట్రాన్ని అని రకాలుగా అభివృద్ధి పదంలోముందుకుతీసుకొని వెళుతున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తెరిగి అధికారంలోనికి వచ్చునట్లు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు,డాక్టర్లు,లాయర్లు,ఇంజనీర్లు, క్రైస్తవ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని పాస్టర్లు క్రాంతికుమార్, జోసెఫ్ బాబు, జాస్సన్, స్వరాజ్, యాకోబు, దాసరి రాజేష్‌లు పర్యవేక్షించారు. నెల్లూరు ప్రముఖ సంఘసేవకులు సాల్మన్, బెనహర్ బాబు, విజయరత్నం, లూథర్ సామ్యూల్, స్టాన్లీ పీటర్ పాల్ పాల్గొని ప్రార్ధనలు చేశారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

విశాలాంధ్ర కందుకూరు రూరల్ :రాష్ట్రంలో మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చూడాలనే ఏకైక లక్ష్యంతో కందుకూరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం తెలి పారు. ఎన్డీఏ కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ బలపరిచిన నెల్లూరు పార్ల మెంటు ఎంపీ అభ్యర్థికి, కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటువేసి, వేయింటి అత్యధిక ఓట్ల మెజా రిటీతో గెలిపించాలని కోరారు. కందుకూరు మండలం, పందలపాడు , నరిశెట్టి వారిపాలెం గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నరిశెట్టివారిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాసరావు, పందలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి, నరి శెట్టివారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కామని రాఘవ, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దివి శ్రీధర్, రావూరి రామకోటయ్య, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు కసుకుర్తి నవరత్నం, గౌడపేరు ప్రసాదురావు, గౌడపేరు అనీల్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఉప సర్పంచ్ తులసి

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం జట్లకోం దూరు పంచాయ తీలోని కుడితపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జట్ల కొండూరు గ్రామంలో గడపగడప తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మా అన్న కాకాని గోవర్ధన్ అన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి ఇంట్లో మేలు జరగాలన్న ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలన్న రాబోయే ఎలక్షన్లో ప్రతి ఒక్కరు జగనన్నకు సపోర్ట్‌గా ఉండాలని అలాగే రానున్న ఎలక్షన్లో ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తి మరియు ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకాని గోవర్ధన్ అన్నకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఆవుల తులసి రామ్ యాదవ్ జట్లకొండూరు వైస్ ప్రెసిడెంట్, మునగల వీరయ్య, మునగల సునీల్, ఉడుత మధుబాబు యాదవ్, తారకేష్, రోశయ్య,గ్రామస్థులు పాల్గొన్నారు.

జీరో కరెంట్ బిల్లే మా లక్ష్యం: బీజేపి జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు : జీరో కరెంటు బిల్లే మా లక్ష్యం గా ఉంటుందని బిజెపి జిల్లా నేత బోలా శీను పేర్కొన్నారు. మంగళవారం కాగితలాపూరు తమ నివాసము వద్ద విలేకరుల తో మాట్లాడుతూ దేశంలో ప్రతి ఇంటిపై సోలార్ రూ ఫైప్స్ ఏర్పాటు చేసి కరెంటు బిల్లులు సున్నా చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యం అన్నారు ప్రధాని మోదీ. 'అందరి ఇళ్లకు కరెంట్ బిల్లు సున్నా కావాలి. మిగులు విద్యుత్ తో ఆదాయం రావాలి. ఈవీల హవా రానున్న నేపథ్యంలో విద్యుత్ రంగంలో స్వావలంబన సాధించాలి సోలార్ కనెక్షన్లు వస్తే ఈవీల చార్జింగ్ సులభం అవుతుంది. పెట్రోల్, డీజిల్ కోసం నెలకు అయ్యే రూ 1000 2000 ఖర్చు కూడా ఉండదుఅని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో అధికారులే కీలకం

- సమరమంతా వారి కనుసన్నల్లోనే

విశాలాంధ్ర - కొండాపురం : ప్రజాస్వామ్య ప్రక్రియలో ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఎన్నికలను సక్రమంగా నిర్వహించే బాధ్యత మొత్తం అధికారులదే. నోటిఫికేషన్ దగ్గర నుంచి ఫలితాల ప్రకటన వరకు అధికారులు వివిధ స్థాయిలలో తమ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తుంటారు. బూత్ స్థాయి అధికారి:: ఓటరు నమోదు, అడ్రస్ మార్పులు, పేర్ల తొలగింపు, ఓటరు జాబితా ప్రదర్శన తదితర విషయాలలో వీరు కీలకంగా వ్యవహరిస్తారు.

సెక్టార్ ఆఫీసర్ : 8 నుంచి 10 పోలింగ్ కేంద్రాలు ఒక సెక్టార్ ఆఫీసర్ పరిధిలో ఉంటాయి. పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన వీరి బాధ్యత. త్రాగునీరు, విద్యుత్తు తదితర మౌలిక వసతుల కల్పనను వీరు పర్యవేక్షిస్తారు. ప్రిసైడింగ్ అధికారికి, రిటర్నింగ్ అధికారికి సంధానకర్తగా వ్యవహరిస్తుంటారు.

ప్రిసైడింగ్ అధికారి: ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. వీరితోపాటు ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, మరో నలుగురు పోలింగ్ అధికారులు ఉంటారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం ప్రిసైడింగ్ అధికారి పర్యవేక్షణలో జరుగుతుంది. ఓటింగ్ యంత్రాలను తీసుకోవడం, వివిధ రకాల ఫారాలను, మెటీరియల్ తీసుకోవడం మొదలు ఎన్నికల అనంతరం మెటీరియల్ మొత్తం రిసీవింగ్ సెంటర్లో అందజేసే వరకు పూర్తి బాధ్యత వీరిదే. ప్రిసైడింగ్ అధికారులుగా ఎక్కువగా ఉపాధ్యాయులను నియమిస్తారు.

రిటర్నింగ్ అధికారి: ఆర్డీవో స్థాయి అధికారులు ప్రతి నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారులుగా ఉంటారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ, నామినేషన్ల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి వీరి బాధ్యత.

జిల్లా ఎన్నికల అధికారి: జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని బాధ్యతలను పర్యవేక్షిస్తూ సిబ్బందికి దిశానిర్దేశం చేస్తారు.

అధికారుల నిర్లక్ష్యం.. ఓట్లు కోల్పోయిన పౌరజనం

13

విశాలాంధ్ర -మనుబోలు: అధికారుల నిర్లక్ష్యంతోనే తమ ఓట్లు ను కోల్పోయామని వైఎస్ఆర్సిపి నాయకులు అనుమాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాటాడుతూ18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడానికి వారి ఓటును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుదానికి పై స్థాయి అధికారులు ఎంత కృషిచేసిన గ్రౌండ్ లెవెల్లో అది ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. స్థానిక మనుబోలు గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన ఆవుల హనుమంతయ్య(33) మరియు హనుమంతయ్య భార్య నాగమ్మ(43)లు మొదట ఆధార్ కార్డు ద్వారా ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఓటరుగా నమోదు చేసుకున్న తర్వాత రిజెక్ట్ అయినది. తర్వాత విఆర్ఓ నాగార్జున రెడ్డి రేషన్ కార్డు పెట్టి అప్లై చేయమన్నాడు చేసిన తర్వాత కూడా రిజెక్ట్ అయినది .వాళ్లే కాక గూడూరు పెంచలయ్య అను పూల వ్యాపారి40 సంవత్సరాలుగా మనుబోలులో ఉంటున్నాడు. వాళ్ళింట్లో నలుగురికి కూడా ఓట్లు నమోదు చేసుకున్నా వారి కుటుంబంలో కూడా రాలేదు.మనుబోలులో ఇంకా అప్లై చేసుకున్న వాళ్లు ఎందరికో ఓట్లు రాలేదు .దీనికి బాధ్యులు అయినా రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ పై విషయాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి కూడా తీసుకనిపోయి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని నాయకులు అనుమాల ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

కందుకూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం: మండలంలో కందుకూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ విస్తృతంగా ప్రసారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు వృద్ధులు వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఉపాధి హామీ కరువు పని రోజువారి కూలీ 400 రూపాయలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర కల్పిస్తామని ఆయన తెలియజేశారు అలాగే నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు గారికి ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు ఒక ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను వీరి వెంట సిపిఎం కుమారు సుభాను తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని రేణమాల గ్రామంలో కర్తం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి గ్రామం నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి.. అభివృద్ధికి పట్టం కొట్టాలని కోరారు వైఎస్ఆర్ సిపి తరఫున ఎంపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆదరించి ఆశీర్వదించాలని అన్నారు. ప్రతి ఇంటికీ వేలాది, లక్షలాది రూపాయలు లబ్ది పొందడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థలను ఏర్పాటు చేసి పాలనను ప్రజల చెంతకు చేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ ఉప సర్పంచ్ బ్రహ్మ రెడ్డి మాల్యాద్రి చిన్న తదితరులు ఉన్నారు.

టిడిపి ప్రచార కార్యదర్శి జెన్ని రమణయ్య పర్యటన

విశాలాంధ్ర -రాపూరు : ఎన్నికల ప్రచారంలో బాగంగా మండలంలోని పులిగిల్లపాడు, నవాపేట, దళిత గ్రామాలలో టీడీపీ దళిత నాయకులు రాష్ట్ర ప్రచార కార్యదర్శి జెన్ని రమణయ్య సుడిగాలి పర్యటన చేశారు. ఎన్డియే కూటమి టిడిపి, జన సేన, బిజెపి ఉమ్మడి కూటమిలో వేంకటగిరి నియోజక వర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా కురుగొండ్ల రామ కృష్ణను సైకిల్ గుర్తుపై, తిరుపతి జిల్లా పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ గవర్నమెంట్ వచ్చిన తరువాత అభివృద్ధి శూన్యమని దళితలకు రావలసిన ఎస్ సి సబ్‌ప్లాన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. దళితులపై దాడులు, దళితుల పై కత్తులతో దాడులు ప్రశ్నస్తే కేసులు తప్ప ఏమి అభివృద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పచ్చిగళ్ళ రత్నయ్య, కూ ని పోగు కనయ్య, ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు చింతగుంట రాజా పాల్గొన్నా రు.

పదవీ విరమణ చేసిన ప్రసాద్‌కు ఎన్‌ఎంయు ఘన సన్మానం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పని చేసి పదవీ విరమణ చేయుచున్న జివి ఎన్ ప్రసాద్‌కు రాపూరు డిపో ఎన్‌ఎంయుఏ కమిటీ ఘనంగా సన్మానించారు. డిపో సెక్రెటరీ ఎన్ వి రమణయ్య మాట్లాడుతూ ప్రసాద్ 27సం.లు గా కండక్టర్‌గా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందాడని తెలియజేసారు. డిపో మేనేజర్ వై.అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రసాద్ శేషజీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. టి. భాస్కర్ మాట్లాడుతూ ప్రసాద్ చాలా సౌమ్యుడని డ్యూటీకి ఏ రోజు సెలవులు పెట్టలేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో బుర్ర సతీమణి లక్ష్మీ

విశాలాంధ్ర- గుడ్డూరు : గుడ్డూరులోని మామిడి చెట్ల వద్ద నుండి మొదలైన ఎన్నికల ప్రచారం పాల్గొన్న బుర్ర మధుసూదన్ యాదవ్ సతీమణి లక్ష్మీ, గ్రామంలో గడపగడపకు తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తన తండ్రి బుర్ర మధుసూదన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. లక్ష్మీకు గ్రామంలో అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారుఅనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మేలు జరగాలన్న, ప్రతి పేదవాడు సంతోషం గా ఉండాలన్న , రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ జగనన్నకు సపోర్ట్‌గా ఉండాలని,అలాగే రానున్న ఎలక్షన్లో ఎంపీ అభ్యర్థిగా విజయ సాయి రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఐనా తన భర్తను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓట్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్డూరు మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ యాదవ్, ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ పాలకుర్తి శంకర్, జడ్పిటిసి సభ్యులు కోర్సు పాటి బాపిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్,,బిల్లా రమణయ్య,, చిట్యాల రవి,గొర్ల రమేష్, మాధవరెడ్డి,కాపులూరి అశోక్ , చిట్యాల సురేష్, కాపులూరి సుబ్బరాయుడు, కాపులూరి మధుబాబు, కాట్రగడ్డ వెంకట్రావు, గుడ్డూరు మండల సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, గుడ్డూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు అనే ఆయుధంతో జగన్‌ను ఇంటికి పంపించండి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీయించిన అసమర్థత ముఖ్యమంత్రి జగన్ను ఓటు అనే ఆయుధం ద్వారా ఇంటికి పంపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి శ్రీని వాసులు రెడ్డి పిలుపు నిచ్చారు. 14వ డివిజన్ లోఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నెల్లూరులో పోటీ చేస్తున్న నారాయణ నెల్లూరు అభివృద్ధి చేసి చూపించి ఓట్లు అడుగుతున్నారన్నారు. అదేవిధంగా పార్లిమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినీ గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, పసుపులేటి మల్లికార్జున, శేషయ్యనాయుడు, జలదంకి రమేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమిని గెలిపించండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో ఎన్‌డిఎ బలపరిచిన పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కందుకూరు శాసనసభ నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు విజయాలను ఆకాంక్షిస్తూ గడపగడపకు కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును సైకిలు గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా కందుకూరు భాజపా సమన్వయకర్త ఘట్ట మనేని హరిబాబు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం పట్టణ శాఖ ఉపాధ్యక్షులు అమలనాధుని మాల్యాద్రి నాయుడు సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య నవ్వులూరి రాజేష్ దార్ల రాజ్యలక్ష్మి తదితర కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-ముత్తుకూరు :మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మండలంలోని పలుచోట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు, మంత్రి కుమార్తె పూజిత ఇంటిదగ్గ ప్రచారం మంగళవారం నిర్వహించారు. కృష్ణపట్నం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కుమార్తె పూజిత, ఎంపీపీ గండవరపు సుగుణ, స్థానిక నాయకులు రాగాల వెంకటేశ్వర్లు, రాగాల కోదండ, సర్పంచ్ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు. పైనాపురంలో జరిగిన ఇంటింటి ప్రచారం పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి ఆదేశానుసారం, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్ సహకారంతో స్థానిక పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచార నిర్వహించి కాకాని గోవర్ధన్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. అలాగే దొరువుల పాలెం పంచాయతీలో జరిగిన ఇంటింటి ప్రచారంలో స్థానిక వైసీపీ నాయకులు దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, దువ్వూరు తేజ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాకాని గోవర్ధన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

వైకాపాను ఆదరించండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :పట్టణం లోని 19 వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడప గడప కు తిరుగుతూ ప్రతి కుటుంబానికి మేలు జరగాలన్న అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే వచ్చేనెల 13 వ తారీఖున జరగబోయే ఎలక్షన్‌లో ప్రతి ఒక్కరు ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డికి కందుకూరు శాసనసభ అభ్యర్థి గా బుర్రా మధుసూదన్ యాదవ్ కి ఫ్యాన్ గుర్తుపై 2 ఓట్ లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు.

ఆరోగ్యశ్రీని నిర్వీరం చేసిన ఘనుడు జగన్

ఓటమి భయంతో వైసీపీ అభ్యర్థి ఓటర్లకు బెదిరింపు

ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

విశాలాంధ్ర - జలదంకి : ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీరం చేసిన ఘనుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జలదంకి మండలంలోని తిమ్మసముద్రం, కేశవరం, చింతలపాలెం, గట్టుపల్లి ,రామవరప్పాడు, చౌడవరం, బిసి ,ఎస్సీ ,ఎస్టీ కాలనీలలో పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని జలదంకి మండల టిడిపి నాయకత్వంలో ప్రచారం నిర్వహించారు. పల్లె జనం కాకర్ల సురేష్ కోసం ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక ఆయన వెంట నడిచారు. ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగతం పలికారు. కాకర్ల సురేష్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కాకర్ల సురేష్ పల్లె జనానికి చేతులు జోడించి నమస్కారం చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వేడు కున్నారు. అవ్వ తాతలను వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించారు. అన్నదమ్ములను అక్కున చేర్చుకుని త్వరలోనే మీ కష్టాలు తీరుతాయని అభయమిచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల స్పందనతో ఎర్రటి ఎండ చిన్న పోయింది. ఎక్కడికి వెళ్ళినా ఒకటే మాట ఒకటే బాట అదే సైకిల్ గుర్తుకు ఓటు వేస్తాం తెలుగుదేశాన్ని గెలిపిస్తాం అనే నినాదాలె వినిపించాయి. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల రణరంగంలో సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ అనే నన్ను నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పి మధు మోహన్ రెడ్డి, ఉదయగిరి రైతు విభాగ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత సెక్రటరీ ఏ మహేష్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యు సుధీర్ రెడ్డి ,బీసీ సెల్ అధ్యక్షులు కొండలరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పచ్చా మనీషా చౌదరి, నియోజకవర్గ ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ పచ్చా పెంచలనాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్ ,మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి మాల్యాద్రి, మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు ,మండల యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు , కొల్ల రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ మోతే పల్లి మాలకొండయ్య,జమ్మలపాలెం నాయకులు మాజీ సర్పంచ్ నక్కా మాధవ ,ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, మాజీ మండల కన్వీనర్ చిత్తా బత్తిని మస్తాన్ రెడ్డి,గాజుల కోటయ్య ,ముచ్చాల మధుసూదన్ రెడ్డి, గువ్వల వెంకటరామిరెడ్డి జాజుల శివరామయ్య, తల్లపనేని మధుసూదన్ రావు కంచర్ల వినోద్ నాయుడు ,జి చిన్న బాబయ్య ,గొట్టిపాటి మనోజ్ కుమార్ ,ఉంటా రవి ,జే శివరామయ్య ,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, యువ మోర్చా అధ్యక్షులు మేకపాటి మాలాద్రి, మండల అధ్యక్షులు కంచర్ల శరత్ బాబు ,మండల ప్రధాన కార్యదర్శి ఎం కిషోర్ రెడ్డి ,రాకేష్, జిల్లా కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మారెడ్డి ,కో కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, యు మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, పి మధు రాజేష్,జనసైనికులు తెలపోలు రమేష్ ,గుండు కొట్టిన రామ్మూర్తి, జానీ, మాధవరావు, రఘు, శెట్టిపల్లి మధు, ఖాజా, కొల్లు అవిష్, నిమ్మలపల్లి రామచైతన్య ,తోట మురళి నాయుడు, చక్రాల సురేష్ ,ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు, తెలుగుదేశం ,జనసేన ,బిజెపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలను నమ్మొద్దు

ఉదయగిరి వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మాటలు నమ్మొద్దు, ఎన్నికల హామీలు ఇచ్చిన ఏ ఒక్కటి నెరవేర్చరని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జలదంకి మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం, చోడవరం,చినక్రాక,వేములపాడు పంచాయతీలలో వైఎస్ఆర్సిపి విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎల్ ఆర్ అగ్రహారంలో నాయకులు గుర్రం జగ్గయ్య నాయుడు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమం లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి,పార్టీ నాయకులు గుర్రం ధనుష్, ఒంటేరు రామచంద్రారెడ్డి, ఇస్కా మదన్మోహన్ రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్, బోడిమల్ల కృష్ణారెడ్డి,దేవరపల్లి రఘు రామిరెడ్డి,గొట్టిపాటి సుందరయ్య నాయుడు, వల్లంరెడ్డి నర్సారెడ్డి,యనమల ప్రసాద్, పరిశు మాల్యాద్రి ,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

డీసీపల్లిలో మేకపాటి విక్రమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-మర్రిపాడు: మండల పరిధిలోని డీసీపల్లి, కొనసముద్రం, ఖాన్ సాహెబ్ పేటలో ఆత్మకూరు వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. డీసీపల్లి సెంటర్ లో విక్రమ్ రెడ్డికి మహిళలు కర్పూర హారతులతో, స్థానిక వైసీపీ నాయకులు గజ మాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామం లోని ఆల యాల్లో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన 99శాతం అమలు చేసారని చెప్పారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చ లేదని అన్నారు. మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి చంద్ర బాబు హామీల వర్షం కురిపిస్తున్నాడని వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు.పేద ప్రజలకోసం జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి అక్కచెల్లమ్మలకు సంక్షేమాన్ని అందించారని వివరించారు.రేపు జరగబోయే ఎన్నికల్లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆ స్థానంలో ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని అన్నారు.నెల్లూరువైసీపీ ఎంపీగా విజయసాయి రెడ్డి,ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, డీసీపల్లి సర్పంచ్ రేవూరి సుప్రజ, ఎంపీటీసీ సభ్యులు పెర్నాటి దొరసాణమ్మ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మామయ్యను గెలిపించండి :నిహారిక రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని దిలార్ భాయ్ వీధి దేవలాల గడ్డ షబ్బీర్ కాలనీలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు నిహారిక రెడ్డి పాల్గొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేశారు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మేకపాటి కుటుంబం గత 40 సంవత్సరాల నుంచి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. యువతకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ఉదయగిరి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు మే 13 జరిగే ఎన్నికల్లో మా మామయ్య మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని వారి గుర్తు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు మహిళలు ఆమెను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావులూరు సామ్రాజ్యం ఎంపీటీసీ షేక్ పెద్ద మస్తానీ ఎద్దాని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి గ్రామ ఉప సర్పంచ్ షేక్ ముత్తూజ హుస్సేన్ మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ సుభాని మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి వార్డ్ మెంబర్ పుత్తూరు శీను వైఎస్ఆర్సిపి నాయకులు సుభాని పెంచలయ్య మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూరు నియోజకవర్గం బహుజన ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో గ్రామంలో ఆత్మకూరు నియోజకవర్గం బహుజన ఆత్మీయ సమ్మేళన సమావేశం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అధిక సంఖ్యలో పాల్గొని విక్రమ్ రెడ్డి గెలుపులకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అధిక మొత్తంలో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమామే జగనన్న ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమ పాలన రాష్ట్ర ప్రజలకు అందిస్తూ మాట తప్పని ముఖ్యమంత్రిగా ప్రజల మనసులో వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి అన్నారు. మహిళలకు జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలు ఎంత చెప్పినా తక్కువేనని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రతి పథకం ఎంతో సహాయపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైసీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.